తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
18 జనవరి 2025
సంపుటి : 206
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి

- దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,తరంగాలు
దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం -మిగతా 2 లో



## పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

కరీంనగర్,తరంగాలు
పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్దమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 -మిగతా 2 లో



## మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

బీజేపీ సంకల్ప్ పాత్రపై కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ,తరంగాలు
అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర-1'పై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ విమర్శలు గుప్పించారు. బీజేపీ ఇచ్చిన హామీలు 'ఆమ్ ఆద్మీ పార్టీ' నుంచి కాపీ కొట్టారని, తమ పార్టీ ఎంచుకున్న మార్గానే వాళ్లు అనుసరించేటప్పుడు ఏమాత్రం విజన్ లేని బీజేపీని -మిగతా 2 లో

## స్కిల్ యూనివర్సిటీకి ఐటీఈ


# ప్రోత్సాహం

### సింగపూర్ తో ఒప్పందం చేసుకున్న తెలంగాణ..

- పలు అంశాలపై సీఎం రేవంత్ బృందం చర్చలు..
- సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ
- సీఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం
- యూనివర్సిటీతో ఒప్పందం పత్రంపై సంతకాలు
- సీఎం రేవంత్ విజ్ఞప్తికి అంగీకరించిన సింగపూర్ మంత్రి..



హైదరాబాద్,తరంగాలు
నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ -మిగతా 2 లో



## స్థానిక ఎన్నికలపై నజర్

సంక్రాంతి పలకరింపులతో హల్‌చల్

నిజామాబాద్,
బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు రాగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు. ఈనెలలో మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు -మిగతా 2 లో

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

- అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్‌కు వరుస ఎదురుదెబ్బలు

లాహోర్,తరంగాలు
పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 ఏళ్ల జైలు శిక్ష పడగా.. ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి -మిగతా 2 లో





## 31నుంచి బడ్జెట్ సమావేశాలు

-జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత
-మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

న్యూఢిల్లీ,
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 10 నుంచి -మిగతా 2 లో

## ఆరు గ్యారెంటీలని..

# అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడికక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బీఆర్ఎస్ రైతు ధర్నా సభలో కేటీఆర్

రంగారెడ్డి,తరంగాలు
కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. -మిగతా 2 లో





## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

-పారదర్శకంగా గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక
-త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
-రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,తరంగాలు
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# స్కిల్ యూనివర్సిటీకి ఐటీఈ ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై నజర్

(మొదటి తరువాయి)

వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్? బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటిలోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

(మొదటి తరువాయి)

తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాలకు 10 లక్షలు, 5 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించారు. ఇమ్రాన్ దంపతులతో పాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలుచేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా.. ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19 కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమ చేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్‌హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వవిద్యాలయానికి హుసేన్ 57 ఎకరాలను బహుమానంగా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కు పైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు. అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమె కోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి తరువాయి)

ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు.

## ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు

(మొదటి తరువాయి)

100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరఫున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.

## జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి

(మొదటి తరువాయి)

దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు.మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. దేశ రాజధానిలోని భారత మండపంలో నేడు ప్రారంభమైన 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో.. 22వ తేదీ వరకు జరగనుంది. యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్/మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

(మొదటి తరువాయి)

లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి.

## మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

(మొదటి తరువాయి)

ఎందుకు ఎన్నుకోవాలని ఆయన ప్రశ్నించారు. బీజేపీ 'సంకల్ప పాత్ర'ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, గ్యాస్ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలన్నింటినీ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై కేజ్రీవాల్ నిశిత విమర్శలు చేశారు. 'కేజ్రీవాల్ తరహాలోనే ఉచితాలు ఇస్తామంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఈరోజు ప్రకటించారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఉచితాలు మంచివి కావని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతవరకూ చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఉచిత హామీలు గుప్పించడం ద్వారా గతంలో తాము చెప్పినది తప్పని, కేజ్రీవాల్ చేసింది సరైనదేనని ఒప్పుకున్నట్టు అయింది. ఉచితాలు హానికరం కాదని, దేశానికి భగవంతుని ప్రసాదమని మోదీ చెప్పాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని నడ్డా ఇప్పుడు చెబుతున్నారని, ఆ విషయాన్ని సంకల్ప్ పాత్రలోనూ చేర్చారని అన్నారు. ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను మూసేస్తామని నడ్డా చెబుతుండటంపై తాను ఈరోజు ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి, మొహల్లా క్లినిక్‌కు కావాలా, వద్దా అని అడిగానని చెప్పారు. మొహల్లా క్లినిక్‌లకు అనుకూలంగా ఉన్న వారు ఆప్‌కు ఓటు వేయాలని, వద్దనుకునే వారు బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. నా పని మరింత మెరుగ్గా ఎలా చేయాలో నాకు బాగా తెలుసు. కేజ్రీవాల్ చేసే పనే మీరు చేస్తే మిమ్మల్ని ఎందుకు ఎన్నుకోవాలని ప్రజలు బీజేపీని అడుగుతున్నారు' అని ఆయన చెప్పారు. బీజేపీ మేనిఫెస్టో క్లుప్తంగా చెప్పాలంటే, కేజ్రీవాల్ చేసిన పనిని బీజేపీ అభినందించిందని చెప్పారు.

## 31నుంచి బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

# జర్నలిస్టు ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**-సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి**

**-టిఎస్ జెఏ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి దీక్షకు మద్దతు ఇచ్చి మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు**




**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి17,తరంగాలు**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు లు తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టు లకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కుంగ్ జర్నలిస్టులు అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్,పి. సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మీనారాయణ,బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రిష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, క్యూ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్, అహ్మద్ లతో పాటు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





**-రాష్ట్ర మహిళ,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్**



**నల్గొండ ఆర్సీ,డిసెంబర్ 17,తరంగాలు :**
కొత్త రేషన్ కార్డుల జారీకీ నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు.అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు. పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ,ఆయాలకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు , ఇందిరమ్మఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ ,తదితరులు ఉన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో ఆత్మీయుడు దంతూరి మల్లేష్ తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు సీతారాంపురం గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ తో మరణించిన వనబోజు సందీప్ కుటుంబాన్ని శుక్రవారం రోజున పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. వీరివెంటా మాజీ జెడ్పిటిసిలు మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీద పాండరి మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ పంటల సాగుకు ముందుకురావాలి

**జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి**



**వర్దన్నపేట,17జనవరి,తరంగాలు :**
రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగుచేసుకోవడానికి ముందుకు రావాలని,ఉద్యాన శాఖ ద్వారా 90 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా బలపడవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి సూచించారు.శుక్రవారం వర్దన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఉద్యాన శాఖ వరంగల్ జిల్లా,రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో వంగాల గోపాల్ రెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో పరాగ సంపర్కానికి సంబంధించిన వీవిల్స్ విడుదల కార్యక్రమం చేపట్టారు.ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి,రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ్,ఉద్యాన టెక్నికల్ అధికారి రాకేష్, ఆయిల్ పామ్ క్షేత్ర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ సతీష్ నారాయణన్ మాట్లాడుతూ కొత్తగా నాటుకునే రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా ఆయిల్ పామ్ వేసుకోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ధీర ఎన్టీఆర్ స్మారక రంగస్థల జాతీయ పురస్కారం



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 17,తరంగాలు**
హైదరాబాద్ కేంద్రంలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ నందు అర్చనా కల్చరల్ అసోసియేషన్ నటులు శ్రీ ఎన్టీ రామారావు స్మృతిలో శ్రీ అర్చన వెంకటేశ్వరరావు నిర్వాహణలో కనులు మాటలాడునని... ఘంటసాల వెంకటేశ్వరరావు విభావరి సంగీత కార్యక్రమంలో మఠంపల్లి మండల కేంద్రమునకు చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య వివిధ ప్రదర్శనలకు కళా రంగ విశిష్ట సేవలకు గుర్తుగా రంగస్థల ధీర ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజిఎం యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వి. సతీష్ గారు సభాధ్యక్షులు శ్రీ కె. ప్రకాష్ రావు రీజనల్ మేనేజర్ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్మీయ అతిధి ఎన్. రవికుమార్ శ్రీమతి జ్యోతి హర్షిత చింతపాటి మూర్తి పి.ఎస్ .శేఖర్ డాక్టర్ పెట్లు కొండలరావు తదితరులు పాల్గొన్నారు ఎన్టీఆర్ స్మారక రంగస్థల ధీర అవార్డు రావడం పట్ల నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు జిల్లా అధ్యక్షులు పుల్లయ్య రంగస్థల కళాకారుల అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ తదితరులు అభిమానులు అభినందనలు తెలిపారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రముఖ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి వారోత్సవాల్లో నేను ఈ బహుమతి పొందడం అభినందనీయమని తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినోత్సవం





**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండల కేంద్రంలోను మరియు తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరియు ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు(ఎమ్మెల్సీ) తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మూటకొండూర్లో మరియు తుర్కపల్లి మండలంలో మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఇందిరమ్మ రైతు భరోసా

## -అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందించాలి



**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సంబంధించి ప్రతి గ్రామం నుండి కనీసం 100మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ అర్హులందరిని గుర్తించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి సంబంధించిన కార్యకర్తలను లబ్ధిదారులుగా ఎంపిక చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి సరైన లబ్ధిదారులకు నిజంగా భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ రైతు భరోసా ఇవ్వాలి. రేషన్ కార్డుకు అర్హులైన అందరికీ రేషన్ కార్డు ఇవ్వాలి. ఊరికి 30 చొప్పున ఇవ్వడం సరైన పద్ధతి కాదు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి కాంగ్రెసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**మఠంపల్లి,జనవరి 17, తరంగాలు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వే ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలో గల మఠంపల్లి మండలం పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవీడులోని 252, 253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా, అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. 252, 253 లలో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు. చౌటపల్లి లోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540 వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లుగా బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వేనెంబర్ 252, 253, 540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏ డి ఏ రవికుమార్ ,ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ





**తొర్రూర్,జనవరి 17, తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి పాల కేంద్రం వరకు ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల మహా సభను విజయవంతం చేయుట కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ర్యాలీలో సుమారుగా ఈ తొర్రూరు ప్రాంతంలోని మాదిగలందరూ పాల్గొన్నారు.అనంతరం తొర్రూర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో చేరుకొని సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశము ఫిబ్రవరి ఏడవ తారీఖున జరిగే లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రసంగించారు. 2004లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైంది. అనాదికాలం నుండి మాదిగలు వెనుకబాటు తనానికి గురవుతున్నారు.అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం మాదిగలకు రావలసిన రిజర్వేషన్ను ఏ ప్రభుత్వాలు వచ్చినా ఇవ్వడం లేదని అన్నారు. అందుకొరకే ఈ ఎమ్మార్పీఎస్ ను స్థాపించానని అన్నారు. కోర్టులు వర్గీకరణను తీర్పు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని కొంతమంది వ్యక్తులు వారి స్వార్థ లాభం కోసం ఈ ఉద్యమాన్ని నీరు కార్చి మాదిగల రిజర్వేషన్ను వెనుకకు తగ్గించి రిజర్వేషన్ను ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా మాదిగలందరూ ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే రిజర్వేషన్ సదస్సును ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక డబ్బును తీసుకొని రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహంకాళి బుచ్చయ్య,గిద్దె రాంనర్సయ్య, ఇనేపల్లి శ్రీనివాస్, పంతం సురేందర్, ఏర్పుల వెంకన్న,ఏర్పుల రమేష్, నగర కంటి వెంకన్న,ఈదురు యాకయ్య,బచ్చలి వెంకన్న రాంబాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా,ఇందిరమ్మ గృహాలు,రేషన్ కార్డు సర్వేలను పరిశీలించిన డిఆర్డీఓ నాగిరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ అమలులో భాగంగా, సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేలో భాగంగా, శుక్రవారం రోజు, మండలంలోని, రాయిపల్లి,ఖప్రాయపల్లి, గ్రామాలలో, ఆయా టీముల ఆధ్వర్యంలో, సర్వే నిర్వహించడం జరుగుతుంది.సర్వేలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డీఓ టి నాగిరెడ్డి రాయిపల్లి, ఖప్రాయపల్లి గ్రామాలను సందర్శించడం జరిగింది.నాగిరెడ్డి మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాములు నాయక్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు బోడ రేణుక, దేవరపల్లి నర్మద, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ విభాగాల కార్యవర్గ సమావేశం

**-జనవరి 27న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగు వేల గొంతులు లక్ష డప్పుల సన్నహాక మహా ప్రదర్శన విజయవంతం చేయాలి**

**-పాల్గొన్న బీసీ కవుల వేదిక చైర్మన్ కవి రచయిత వాగ్గేయ కారులు దరువు అంజన్న, బైరాగి మెహన్,వెంకటాచారిలు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మరియు అన్ని అనుబంధ విభాగాల కార్యవర్గ సమావేశం ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ కవుల రచయితల వేదిక చైర్మన్ దరువు అంజన్న, బైరాగి మోహన్, వెంకటాచారిలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జనవరి 27 న భువనగిరి పట్టణంలో నిర్వహించు సన్నహాక భారీ ప్రదర్శనను విజయవంతం చేయడం మీద ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. వేలాదిగా డప్పుల సమీకరణ,అలాగే ప్రజా సమీకరణ చేయాలని అందుకోసం జిల్లాలలోని ప్రతి గ్రామం నుండి ప్రతి మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున ప్రజలు డప్పులు పట్టుకొని తరలి వచ్చే విధంగా నాలుగు రోజులపాటు అహర్నిశలు శ్రమించాలని నిర్ణయించడం జరిగింది. 27న జరుగు ఈ మహా ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,కళానేతల సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పియస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ,సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,భూడిద జానీ మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ,జెరిపోతుల కరుణాకర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ,నల్ల స్వామి మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, మైలారం గణేష్ మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ,గజ్జెల్లి వినోద్ మాదిగ, సంగి నవీన్ మాదిగ, వంకరి శ్రీకాంత్,కుమార్ మాదిగ, ఊట్ల జంగయ్య మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, మొగిలిపాక సత్తయ్య మాదిగ, పాముకుంట్ల బస్వయ్య మాదిగ, పెద్దల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల అవగాహన





**కేసముద్రం,జనవరి 17, (తరంగాలు)** ఉప్పరపల్లి గ్రామంలో ప్రజలకు శుక్రవారం రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత లో భాగంగా వాహనాలు నడిపే వారు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ వాడాలని సూచించారు. కారులో ప్రయాణించేవారు తప్పనిసరి సీట్ బెల్ట్ వాడాలని, అతివేగం పనికిరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాల కొరకు 1930, పోలీసుల అత్యవసర సేవలకు 100 కు డయల్ చేయాలన్నారు. వాట్సప్ గ్రూపుల ద్వారా ఏపీకే ఫైల్స్ పంపడం, జంపుడ్ డిపాజిట్ మెసేజ్ ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాల్సిందే






**-రాష్ట్ర మహాసభల సందర్భంగా 25న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత రాక**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు**

**సంగారెడ్డి, 17జనవరి, తరంగాలు :** ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాల్సిందేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు అన్నారు. శు క్రవారం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక న్యూ బస్టాండ్ దగ్గర సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లును అమోదింపజేసేందుకు 189వ రాజ్యాంగ సవరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని ఆయన విమర్శించారు. ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందదనే ఉద్దేశంతో సెలెక్ట్ కమిటీకి పంపిందని గుర్తు చేశారు. ఇప్పటికే దేశంలోని చిన్నాచితక పార్టీలను నయానా, బయానా బెదిరిస్తూ, బుజ్జగిస్తూ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. దేశంలోని లౌకిక పార్టీలన్ని ఒక్కతాటిపైకి వచ్చి పార్లమెంట్‌లో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి నాలుగు లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికులు సమ్మె, చర్చల హక్కులను కోల్పోతారని చెప్పారు. ఈ మార్గదర్శకాలు యాజమాన్యాలకు చుట్టాలు కాగా,



కార్మికుల మెడపై కత్తుల్లాంటివని వ్యాఖ్యానించారు. ఇండియాబ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలను తాను అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం అందుకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలనే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని కోరారు. జాబ్ కార్డులు,రేషన్ కార్డులను ప్రాతిపదికగా తీసుకుంటే, అవి లేని వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ గ్రామ సభల్లో అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మేలు జరిగేలా పథకాలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారంటీ అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనే అంశాలు కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ పేరిట వేల ఎకరాల భూ సేకరణ సరికాదని అన్నారు. అలాగే హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాదనీ, మిత్రపక్షం అంతకన్నా కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఎవరినైనా ప్రశ్నిస్తామని తమ్మినేని స్పష్టం చేశారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తోందని విమర్శిం చారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డిలో జరగనున్న పార్టీ రాష్ట్ర మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. బీజేపీ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలతో ఐక్య పోరాటాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. రెండు పార్టీలు మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహా సభ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే విధంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మహేష్ కుమార్, లక్ష్మీనారాయణ, మధుకర్, రాజు,జయరాజ్, రాజు, మల్లేశం, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు,వయోవృద్ధులకు అలెంకో వారి సహకారంతో ఉపకరణలు.

**-ఈ నెల 20 నుండి 24 వరకు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరములు**

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 17 (తరంగాలు)** జిల్లాలో దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు అలెంకో వారి సహకారంతో సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరములు ఈ నెల 20న గిరిజన భవనం, మహబూబాబాద్, 21న ఇండోర్ స్టేడియం, మరిపెడ, 22న రత్నం ఇంజనీర్ హౌస్ ప్రక్కన హాల్, డోర్నకల్, 23న రైతువేదిక, తొర్రూర్, 24న రైతువేదిక కొత్తగూడ నందు శిబిరములు నిర్వహిస్తున్నామని దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు అవసరమైన సహాయ ఉపకరణములు (బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు, వాకింగ్ స్టిక్స్ మొదలైన ఉపకరణములు ఎంపిక శిబిరములు నిర్వహిస్తున్నామని, ఈ సదవకాశమును ఉపయోగించుకొవాలని శిబిరములకు హాజరయ్యే వారు తమ వెంట తప్పక యు డి ఐ డి కార్డు, సదరమ్ మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్/ఆదాయం, పాస్పోటోలు (2) యు డి ఐ డి కార్డు లేని వారు యు డి ఐ డి పోర్టల్ నందు పేరును నమోదు చేసుకొని జీరాక్స్ ప్రతులను తెచ్చుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి యం. ధనమ్మ, నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరములకు 9133415312, 9177260816.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా సుమేష్ యాదవ్



**పాలేరు ఆర్సీ. 17జనవరి(, తరంగాలు).** తెలంగాణా బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఏళ్ళబోయిన సుమేష్ యాదవ్ ను ఎంపిక చేస్తూ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భారత్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నియామక పత్రాన్ని భారత్ సుమేష్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని భారత్ మాట్లాడుతూ.. బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారం గా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సుమేష్ యాదవ్ ను అభినందించారు. అధ్యక్షుడు సుమేష్ యాదవ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన నాయిని భారత్ కు కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన భారత్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సంభయ్య, ఖమ్మం జిల్లా బీసీ నాయకులు గడ్డం నరేష్, కుమార్ ,యాదవ్, తదితరులు హాజరయ్యారు.

# తొర్రూర్ లో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు.

**-క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ & తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడిపెల్లి యాకన్న**



**తొర్రూర్ జనవరి 17 తరంగాలు....** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణంలో శు క్రవారం రోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న మరియు క్యూ న్యూస్ & శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, మరియు అత్యవసర చికిత్స కోసం వచ్చిన రోగులకు తీన్మార్ మల్లన్న పేరు మీద పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, మరియు ఇతర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గాడి పెల్లి యాకన్న మరియు క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజలకు ధైర్యం ఇచ్చే శక్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు మద్దెల



సురేష్, పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్, రాయపర్తి మండల అధ్యక్షుడు చెడిపాక సందీప్, రాయపర్తి మండల ఉపాధ్యక్షుడు చెడిపాక గణేష్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకాని మహేందర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం మహిళ విభాగం అధ్యక్షురాలు గుంటుక నవ్య ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, తీన్మార్ మల్లన్న అభిమానులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ ప్రతినిధి, 17జనవరి, తరంగాలు :** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శు క్రవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చాడ పంచాయతీ కార్యదర్శిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి



**ఆలేరు ఆర్సీ, జనవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలు 108 లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలింపు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉప్పరపల్లిలో మూడు గడ్డివాములు దగ్ధం



**కేసముద్రం, జనవరి 17, (తరంగాలు)** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో మూడు గడ్డివాములు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.కత్తుల కుమార్ స్వామి,బండి మంజుల,వడగం లింగయ్య కు చెందిన మూడు గడ్డివాములు దగ్ధం అయ్యాయి.సుమారు లక్ష రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని,వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన

### -మైనవారిగూడెం గ్రామ ప్రజలు



**మిర్యాలగూడ,17జనవరి, తరంగాలు:** బాధిత కుటుంబానికి మైనవారిగూడెం గ్రామ ప్రజలు అండగా నిలిచారు.యాభై సంవత్సరాల క్రితం ఆంధ్రా నుంచి వలస వచ్చిన గట్టే బోయిన శ్రీనివాస్ కుటుంబం మైన వారి గూడెంలో స్థిరపడి అందరితో కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు.అకస్మాత్తుగా కాలం వారిపై శాపంగా మారి కుటుంబ పెద్దని కోల్పోయి,తన ఇద్దరి కుమారులు క్యాన్సర్ బారినపడి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మైనవారిగూడెం గ్రామ పెద్దలు,ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యవసాయదారులు అందరూ కలిసి తమ వంతు సహాయం చేయాలని మైనవారికి గూడెం పెద్దలు నిర్ణయించారు.గట్టె బోయిన శ్రీనివాస్ తల్లి లక్ష్మీదేవమ్మ అత్యంత పేదరికం అనుభవిస్తూ కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవనం సాగిస్తుండడంతో మన మైన వారి గూడెం ప్రజలు అందరూ కలిసి 35700 రూపాయలు మల్లేపల్లి లక్ష్మణ్ అడ్వకేట్ ఆధ్వర్యంలో సేకరించారు. అందులో కొంత భాగం 15.700 రూపాయలు లక్ష్మీదేవమ్మకు మిగతా 20 వేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం చేసిన వారందరికీ ఆ భగవంతుడు ఆయు రారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నామనీ గ్రామ సభ్యులు కోరుతూ... మున్ముందు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకి సహాయపడాలని గ్రామ ప్రజలను,మైనవారిగూడెం మిత్ర బృందం కోరారు.ఈ కార్యక్రమంలో మైనం జానకి రాములు,మల్లేపల్లి భాస్కర్, మేడిశెట్టి శ్రీనివాస్,మున్నా, సైదులు,మట్టపల్లి సైదులు మరియు మల్లేపల్లి శోభన్ బాబు,మార్త సతీష్ మల్లేపల్లి లక్ష్మణ్ (అడ్వకేట్)తదితరులు పాల్గొన్నారు.

## అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివంజీ.

### మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపిన బొడ్డు పల్లి ఉపేందర్



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 17 (తరంగాలు)** ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం వరంగల్ ముద్దుబిడ్డ పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజి కి మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపిన లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన దీప్తి జివంజీ అథ్లెట్ గా రాణించి రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకోవడం యావత్ క్రీడా లోకానికి మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని నేటి యువత కూడా దీప్తి జివంజీ లాంటి అథ్లెట్ లను ఆదర్శంగా తీసుకొని క్రీడలలో రాణించాలని అన్నారు.

## మల్యాల జే.వి.యర్. ఉద్యాన పరిశోధనా స్థానాన్ని సందర్శించిన





### -ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 17 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మల్యాల గ్రామంలోని జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానాన్ని సందర్శించి, పరిశోధన స్థానంలో నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. ఉద్యాన పరిశోధన స్థానం హెడ్ కత్తుల నాగరాజు జే.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానంలో నాణ్యమైన మామిడి, జామ, నిమ్మ, కరొండ అంటు మొక్కలను ఉత్పత్తి చేస్తున్నామని, మిరప పంటలపై వచ్చే చీడపీడల సమగ్ర నివారణకై పరిశోధనలు జరుపుతున్నామని, మహబూబాబాద్ జిల్లాలో సాగు చేసే మిరప తోటలలో కాలానుగుణంగా ఆశించే రోగాల గురించి పరిశోధన స్థానం శాస్త్రవేత్త ప్రశాంత్ కుమార్ సమగ్ర సర్వే నిర్వహిస్తూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వాటి నివారణకై రైతులకు తగు సూచనలు చేస్తున్నారని, క్షేత్ర పర్యటనలు చేసి రైతులకు సలహాలు సూచనలు చేస్తున్నామని ఎమ్మెల్యే కి నివేదించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక మిరప రైతులతో మాట్లాడుతూ వారి సాగు సమస్యలను గురించి, ఉద్యాన పరిశోధనా స్థానం రైతులకు అందిస్తున్న సహకారం గురించి తెలుసుకొని, పరిశోధనా స్థానం వారి రైతులకు చేస్తున్న సేవలు హర్షనీయమైనవని కితాబిచ్చారు.పురుగుమందుల వాడకం తగ్గేలా, పంటలపై వచ్చే చీడపీడలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా, పంట పెట్టుబడి వ్యయం తగ్గే కోణంలోనే పరిశోధనలను రూపకల్పన చేస్తూ శాస్త్రవేత్తలు పరిశోధన చేయాలని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశిస్తూ శాస్త్రవేత్తలకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహబూబాబాద్ పరిధిలో ఉన్న మల్యాల ఉద్యాన పరిశోధన స్థానం మరియు కె.వి.కె. లో ఉన్న శాస్త్రవేత్తల సలహాలు సూచనల మేరకు రైతులు పంట సాగు చేయాలని, మిరప పంటల్లో పురుగుమందుల వాడకం తగ్గించాలని, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, రైతులందరూ ఉద్యాన పరిశోధన స్థానం సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రశాంత్, పరిశోధనా స్థానం సిబ్బంది, కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ క్రాంతి, రైతులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



**కేసముద్రం,జనవరి 17, (తరంగాలు)** జనవరి 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయ సారధి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామ సమయాన బ్రిటిష్ వలస పాలనకు విశ్లేషంగా అంతరాలు లేని సమసమాజ లక్ష్యం కై రష్యన్ విప్లవ స్ఫూర్తితో 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందన్నారు. సిపిఐ పార్టీపై నాటు బ్రిటిష్ పాలన విధించినప్పటికీ రహస్య ఉద్యమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో నిజాం పానాలను రజాకార్లు దొరలు దేశ్ ముకుల్ సాగించిన అనాగరిక పాలనపై భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలిపించింది సిపిఐ అని అన్నారు. 4000 మంది అమరుల రక్త తర్పణంతో పాటు జైలు జీవితాలు హత్యలు దాడులు ఎదుర్కొని వేలాది మట్టి మనుషులతో సాగించిన ప్రపంచ ప్రఖ్యాతి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసింది సిపిఐ అన్నారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు ప్రజాక్షేత్రంలో చట్టసభలో జై తెలంగాణకు జై కొట్టిన ఏకైక జాతీయ పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అని నిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని కొనియాడారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 25న మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్. సహాయ కార్యదర్శి మంద భాస్కర్ వరిపల్లి వెంకన్న.మడత నారాయణ, చొప్పరి వెంకటయ్య, చక్రు దాసరి సాయిలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు - లక్ష డప్పులు

### -సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**కేసముద్రం, జనవరి 17, (తరంగాలు)** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే మహా సంస్కృతిక కార్యక్రమ ప్రదర్శన వెయ్యి గొంతులు-లక్ష డప్పులు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో కేసముద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మరియు దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి తమ పూర్తి మద్దతును తెలియజేసి, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలం అధ్యక్షులు కొమ్ము నాగరాజు, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ మాదిగ,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జల్లె యాకాంబరం మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు యాకయ్య, పెండ్యాల రవి, వలం దాసు మహేష్,బిర్రు సాంబయ్య, పందుల నాగేంద్రబాబు, పందుల శ్రీను, గద్దల బాబు, వేల్పుగొండ మధు,వేల్పుగొండ కరుణాకర్, మూరగుండ్ల విష్ణు, పందుల మహేష్, మేల్పుగొండ విజయ్, వేల్పుగొండ ప్రేమ్, బిర్రు శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి





**-కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**-పట్టణ కేంద్రంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 17, (తరంగాలు):** నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయడం తో పాటు నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ సూచించారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఈదులపూసపల్లి 01వ వార్డ్ లో సీడీఎఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని అన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట బిడ్డ దీప్తి జీవంజికి అర్జున అవార్డు దక్కడం సంతోషకరం

**-అభినందనలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట,17జనవరి,తరంగాలు :** వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఆడబిడ్డ దీప్తి జీవంజికి అర్జున అవార్డు దక్కడం సంతోషకరమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం,వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ,పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవించడం జరుగుతుందన్నారు. అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన క్రీడా పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు.



# నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు





**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**-30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు**

**-దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**

**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్.నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం,ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో ఖానాపురం, బల్లెపల్లి,బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు.ఖమ్మం ఖిల్లా,వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని,ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు.ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు,పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు.మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని,తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని,ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు.సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని,అలాగే మన పి.హెచ్.సి.లు,ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు.విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు.జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు.భక్త రామదాసు,నాగార్జున సాగర్,ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**-లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణతో ఆడదూడలే జన్మిస్తాయి**

**-పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్**



**ఐనవోలు,17జనవరి,తరంగాలు :** ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే ఆడ దూడలు మాత్రమే పుడుతాయని తెలిపారు.దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో 56 పశువులు రాగా 26 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు.గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఏ వినయ్,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు,గోపాల మిత్రులు గూబ బిక్షపతి,మల్లెపాక సంపత్,సూదగోని గోపాల్,మైదం రజిత,పశువైద్య సిబ్బంది రవి,ప్రభాకర్,గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పగడ్బందీగా అమలుపరచాలి

**-మహిళలపై దాడులను అరికట్టాలి**

**-ఐ హెచ్ ఆర్ సి.వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ అధ్యక్షురాలు.గడ్డం సుభద్ర**



**నల్లబెల్లి, జనవరి 17, తరంగాలు:** మహిళలపై దాడులను అరికట్టి మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని. అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు. పాలకుర్తి విజయ్ కుమార్. మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర అన్నారు. శుక్రవారం నల్లబెల్లి ఎస్ఐ. వడిచర్ల గోవర్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు పరచాలని దిశా పోస్కో చట్టాలను పగడ్బందీగా అమలుపరిచి మహిళలకు రక్షణ కల్పించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలుపరిచి దళిత గిరిజన మహిళలపై దాడులను అరికట్టాలని దళిత గిరిజన భూములను భూ కబ్జాదారుల నుండి పేదవారికి రక్షణ కల్పించాలని భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# జనవరి 19 వ తేదీన మహబూబాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి

**కేసముద్రం,జనవరి 17, (తరంగాలు)** ఈ నెల 19 వ తేదీన అనంతారం దేవస్థానం నుండి మహబూబాబాద్ అమరవీరుల స్మారక స్థూపం వరకు తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర ఉంటుందని, ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మనవి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమకారుల పాదయాత్ర మరియు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి పాదయాత్రను ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నెలకు 25 వేల ఫించన్, నివాస స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్ గౌరవ సలహాదారులు గుగులోతు దస్రు నాయక్, గుంజపొడుగు కొమ్మన్న, మోడెం రవీందర్ గౌడ్, భట్టు శ్రీను, ఎన్.అశోక్ స్టాలిన్ ఉపాధ్యక్షులు కొలిపాక వెంకన్న, గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు, మంద భాస్కర్, కార్యదర్శులు దండు శ్రీనివాస్, చందా గోపి, శివారపు శ్రీధర్, తరాల సంపత్, కూన భద్రాద్రి పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణప్రసాద్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో కొనసాగుతున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన వర్చసా ఫౌండేషన్ టీమ్ లీడర్స్ కృష్ణ ఏదుల, శ్రీనివాస్ సుబ్బారావు, అవిజిత్ శర్మ, అరుణ తో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ భవనం నిర్మాణానికి శుక్రవారం స్కూల్ ఆవరణలో శంకుస్థాపన చేశారు.కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరై శంకుస్థాపనలో పాల్గొన్నారు.ప్రైమరీ విద్యార్థుల తరగతుల భవనం శిధిలావస్థలో వుండటంతో సామజిక సేవలో భాగంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టా శర్మ చోరవతో వరుస్తా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు వరుస ఫౌండేషన్ తెలిపింది.ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్,టిఫిన్ బాక్స్ లు అందజేశారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ ఐ కామరాజు,సురేష్,స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 17(తరంగాలు)**




మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ నెత్రుత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యోత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ సంబంధిచిన పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 19.01.2025. ఆదివారం రోజున గంగారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యాలైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ మరియు వైద్యనిపుణులచే వైద్యం మరియు మందులు అందించడం జరిగితుంది వారన్నారు.గంగారం, కొత్తగూడ, గూడూరు మరియు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేందర్,రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవికుమార్ మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

**-కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**న్యూఢిల్లీ,జనవరి 17, తరంగాలు :**
దళితుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణలో విద్యా వైద్యానికి అధిక నిధులు కేటాయించి అట్టడుగు వర్గాలైన దళిత సంక్షేమానికి కృషి చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రికి రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పోలీస్ బ్యూరో చైర్మన్ కొమ్ముల బాబు,రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్,టీపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎగవేతలు, కోతలు తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు**

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 18 తరంగాలు:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గద్దెనెక్కాక రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన నడుస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళి హామీలు అమలు చేసే బాధ్యతను తాను తీసుకుంటానరడం రాజకీయాల్లో అత్యంత దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అన్ని హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. హామీల అమలుపై దేవుళ్లపై ఒట్లు వేసి ప్రజలతో పాటు దేవుళ్లను కూడా మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 400 రోజులు గడిచినా హామీలను అమలు చేయకుండా రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26న అమలు చేస్తామంటూ కళ్ళైబొల్లి మాటలు మాట్లాడుతూ రాజ్యాంగ దినాన్ని అపవిత్రం చేస్తున్నాడని అన్నారు. 100 రోజుల్లో నెరవేరుస్తానన్న హామీలను ఎగవేసి పవిత్రమైన జనవరి 26 తేదీన అమలు చేస్తామని మాట మార్చడం రాజ్యాంగాన్ని అవమానపరచడం గానే బి ఆర్ ఎస్ భావిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల పరిస్థితి అద్వాన స్థితికి చేరిందని బోనస్ బోగస్ మారిందని ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి కేవలం సన్న వరి ధాన్యానికి మాత్రమే పరిమితం చేశారన్నారు. బోనస్ ఎగవేయాలని ఉద్దేశంతో దాన్యం అంతా ప్రైవేట్ వ్యక్తుల చేతులకు వెళ్లాక ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించడం వేనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతు పండించిన వరి ధాన్యానికి బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఎత్తుగడవేసిందన్నారు. 55 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనాలు ఉన్నా నేపథ్యంలో ఆలస్యం చేసి 20 లక్షల టన్నులను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేయడం రైతులను మోసం చేసే కుట్రలో భాగంగానే భావించాల్సి ఉంటుందన్నారు. బోనస్ బోగస్ గా మారిందని ఇప్పటికే రైతులు రెండు నెలలుగా బోనస్ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులను అడుగడుగునా మోసానికి గురిచేసిందన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా 50 శాతానికి మించి రుణమాఫీ జరగలేదన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు ఇస్తామన్న సాయాన్ని తగ్గించి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు దఫాలుగా ఎగవేసిన రైతు భరోసా ఎకరాకు 17,500 రైతుల కు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా బకాయిలు చెల్లించకుండా జనవరి 26వ తేదీన అకౌంట్లో 6000 వేస్తామని తప్పించుకునే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. గ్రామాల్లో ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను, గ్రామ, మండల నాయకులను ప్రజలు నిలదీస్తారని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో పర్యటిస్తే ప్రజలు నిలదీస్తారనే భయంతో జనవరి 26న అన్ని హామీలను అమలు చేస్తామని భోగస్ ప్రకటనకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రజలను మభ్యపెట్టి మళ్లీ గద్దనెక్కక హామీల ఎగవేత చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా బోనసులు ఎలా బోగస్ గా మారాయో స్థానిక ఎన్నికల తర్వాత అన్ని బోగస్ గానే మారుతాయి అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి వ్యవసాయ కూలీకి సంవత్సరానికి 12,000 చెల్లిస్తామని మాట ఇచ్చారని దద్దెనెక్కాక దాంట్లో కూడా కొర్రీలు పెడుతూ మాట మార్చడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి వ్యవసాయ కూలీకి 12000 ఇస్తామని నేడు జాబు కార్డు కలిగి ఉండి 20 రోజులు పని చేసిన వారికే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. రాష్ట్రంలో 58 లక్షల పైచిలకు జాబు కార్డులు కలిగి ఉన్నాయని భూమిలేని వ్యవసాయ కూలీలు భూమి లేనివారు 20 రోజుల పని దినాలు పూర్తిచేసిన వారికే 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం హామీ ఎగవేతకు నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. సన్నా , చిన్నకారు రైతులు ఎకరా , 2ఎకరాలు ఉన్న రైతులు ఉపాధి హామీ పనికి వెళ్లే వాళ్లే వారిని పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్న తీరును బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీల పరిధిలో ఉండే వ్యవసాయ కూలీలకు జాబు కార్డులు లేవని వారు అర్హులా కాదా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో 11 మండలాల్లో ప్రతి మండలానికి ఒక గ్రామ పంచాయతీని తీసుకొని కాంగ్రెస్ నిబంధనల ప్రకారం ఎంతమందికి రైతు కూలీ పథకం వస్తుందో సర్వే నిర్వహించడం జరిగిందని 11 గ్రామాల్లో 5000 మందికి జాబు కార్డ్స్ ఉన్నట్లు తేలాయని భూమిలేని వారు 720 కుటుంబాలు 20 రోజులు పని దినాలు పూర్తి చేసిన వారి సంఖ్య 331 గా ఉందని దీని ప్రకారం భూమి లేకుండా జాబ్ కార్డు కలిగి ఉండి 20 రోజులకు 10 దినాలు పూర్తిచేసిన వారి శాతం 5.6 మాత్రమేనని అన్నారు. ఈ లెక్క ప్రకారం 3,27,700 మంది వరంగల్ జిల్లాలో రేవంత్ రెడ్డి చేసిన కుట్రలో భాగంగా కూలీలకు ఎగనామం పెడుతున్నారని కేవలం 300 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని మమ అనిపించే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. రేవంత్ కుట్రలకు వ్యతిరేకంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో అన్ని జిల్లాల్లో కార్మిక విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కెందుకే కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని రాష్ట్రంలో 18 లక్షల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని కులగననకు ప్రజలు సహకరించలేదన్నారు. అనేక నిబంధనలతో రేషన్ కార్డును తొలగించే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. 18 లక్షల దరఖాస్తులు ఉంటే కాంగ్రెస్ తెచ్చిన నిబంధనలతో కేవలం మూడు నుండి నాలుగు లక్షల మందికి రేషన్ కార్డు పరిమితం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రైతులను రైతు కూలీలను నయవంచన చేసింది రేవంత్ సర్కార్ అని దుయ్యబట్టారు. పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలతో హామీలు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక మాట తప్పిందని జనవరి 26 లాంటి పవిత్రమైన రోజున అపవిత్రం చేసే కుట్ర కాంగ్రెస్ తలపెట్టిందన్నారు. గ్రామాల్లోని రైతులు రైతు కూలీలు ఈ కుట్ర పై చర్చ పెట్టాలని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఒక పథకాన్ని సంపూర్ణంగా పూర్తి చేయని రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి అబద్దాలు చెబితే ప్రజలు బుద్ధి చెప్పారని ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కు రేపు అదే గుణపాఠం తప్పదన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసమే పథకాల డ్రామా అని హామీల అమలులో కాంగ్రెస్కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని కోరారు.

# బాధిత కుటుంబానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శ ఆర్థిక సహాయం...





**తొర్రూరు, 17 జనవరి,తరంగాలు:**
ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కేసాగని ఈరయ్య కుటుంబ సభ్యులను పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.తొర్రురు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన గీతకార్మికుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేసాగని ఈరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఈరయ్య చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి వెంట మండల ముఖ్యనాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

-పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలు

-త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 17 (తరంగాలు)**

ఖమ్మం:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి సమీక్షించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ,హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి.గౌతమ్,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఇలంబర్తి,సిఎంఆర్వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా,నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు.ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రిగారు సిఎస్ కి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని,ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి





-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

-బాధితులకు అండగా నిలవాలి..

-పేదల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి..

-కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్షించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్





**వరంగల్ ప్రతినిధి ,17 జనవరి, తరంగాలు :**

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ అధికారి డి. వరప్రసాద్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి జాతీయ కమిషన్ సభ్యులు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమం, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ,అభివృద్ధి,రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సదుపాయాలను గురించి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వివరించారు. రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, సిరికల్చర్, జిడబ్ల్యూఎంసి, ఎస్.సి కార్పొరేషన్, దళిత బంధు,తదితర శాఖలు ఎస్సిలకు సంక్షేమం అమలు, పోలీసు శాఖ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని అన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు చేయూత అందించేందుకు రుణాలందించాలని పేర్కొన్నారు. వారికి ఇబ్బందులు కలిగించొద్దని, పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని ఆ సంకల్పంతో అధికారులు పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం జరగడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో గుడుంబా విక్రయాలను పూర్తిగా నియంత్రించాలని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ భూ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నామని తెలిపారు. అసైన్డ్ భూములకు చట్టపద్ధత కల్పించి పాస్ బుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీస్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు.అంతకుముందు జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖాడే,అదనపు కలెక్టర్ సంధ్యారాణి సాదరంగా స్వాగతించారు.అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సమావేశంలో అన్నీ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీ లు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర బిఆర్ఎస్ కార్పోరేటర్లతో మాజీ మంత్రి పువ్వాడ సమావేశం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బిఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులుగా పాలకవర్గ సమావేశంలో ప్రజా సమస్యలకై పోరాడాలని పాలకవర్గ సమావేశంలో ప్రతిపక్ష పాత్ర పోషించి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టకు పాటుపడాలని అన్నారు.మీకు ఏ సమస్య వచ్చిన నేను అందుబాటులో ఉంటానని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని అందరు ధైర్యంగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుపరచని చేతకాని ప్రభుత్వం అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారం అనుభవిస్తూ ఎంజాయ్ చేస్తుందని అన్నారు.ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించక ఆరు నెలలు దాటింది,నగర సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు.శానిటేషన్,వీధి లైట్లు,నగర శుభ్రత అనేది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పట్టించున్న వారు లేరు.మంత్రులు వచ్చి రివ్యూ మీటింగ్ లు పెట్టడమే కానీ అమలుపరిచే దాఖలాలు లేవు.వార్డులకు అభివృద్ధి నిధులు ఈ రోజు వరకు కేటాయించలేదు.ఇంటి ఇంటికి చెత్త సేకరించే ఆటోలు సైతం మూలనపడ్డాయి.కార్పోరేటర్లు అనే ప్రోటోకాల్ సైతం పాటించడం లేదని అన్నారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## బ్యాంకు భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో సమీక్ష

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 17(తరంగాలు)**

ఖమ్మం: బ్యాంక్ భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమన్వయ సమీక్ష నిర్వహించారు.కర్ణాటకలోని బీదర్ నగరం శివాజీ చౌక్ లోని బ్యాంక్ నుండి ఏటీఎం కేంద్రంలో పెట్టేందుకు నగదు పెట్టె తీసుకొని బ్యాంకు బయట వున్న ఏటీఎం వ్యాన్ వద్దకు తీసుకొస్తున్న సిబ్బందిపై కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు ఏటీఎం వ్యాన్ లో ఉన్నసొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయిన ఘటన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు.అన్ని బ్యాంకుల వద్ద రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్ ఉండేలా చర్యలు తీసుకొవాలని స్థానిక పోలీసులకు ఆదేశించిమని తెలిపారు. ప్రధానంగా బ్యాంకుల్లో ఏదైనా భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంక్ మేనేజర్ అభ్యర్థన మేరకు ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉండేలా చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశామని అన్నారు. బ్యాంకుకు ఏదైనా ముప్పు లేదా పోలీసుల నుండి ఏదైనా సహాయం కావాలని,సంబంధిత బ్రాంచ్ మేనేజర్ అభ్యర్థించినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా స్థానిక పోలీసులు సహాయం అందిస్తారని అన్నారు.ముఖ్యంగా భద్రతా ప్రయోజనం కోసం బ్యాంక్ పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు సూచించారు.బ్యాంకు సమీప ఇళ్లలో ఎవరు నివసిస్తున్నారో సెక్యూరిటీ చెక్ చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## ఆర్ఆర్బి,ఎస్ఎస్సి బ్యాంకింగ్ పరీక్ష కోసం 100 రోజుల ఉచిత శిక్షణ

**మహబూబాబాద్, బ్యూరో జనవరి.17 (తరంగాలు)**

ఆర్ఆర్బి, ఎస్ఎస్సి బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్న స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి పి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000/- మించకూడదని ఆయన పేర్కొన్నారు. ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178 నెంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు

## జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్.వి.కే.యం.పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల,బల్లేపల్లి కు చెందిన విద్యార్థులు టి. సత్యసాయి,సిహెచ్.యశ్వంత్ లు ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ తీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్ తో ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను,ప్రాజెక్టు గైడ్ టీచరు కే.రోషయ్య లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లో అభినందించారు.ఈనెల 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను,పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి లను జిల్లా కలెక్టర్,డీఈఓ సోమశేఖరశర్మ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయస్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

## లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో కూన శ్రీశైలం గౌడ్ గెలుపు



**కుత్బుల్లాపూర్ జనవరి 17 (తరంగాలు)**
లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. షాపూర్ నగర్ లో లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ నాయకులు శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను శ్రీశైలం గౌడ్ సన్మాంచి...తాను నిరంతరం మీకు అందుబాటులో ఉంటానని, కార్మికులకు ఏ సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు, పరుశురాం, వెంకటయ్య, అశోక్, ఆంజనేయులు రమేష్ శివరాజ్, పి శ్రీనివాస్, ప్రభాకర్ , శంకరయ్య, హఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్ ,వెంకట స్వామి గౌడ్, విష్ణు రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన రెండు నెలల వేతనం ఇప్పించిన

### –బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

**కుత్బుల్లాపూర్ జనవరి 17 (తరంగాలు)**



సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, మున్న, ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం "జూన్, జూలై," రెండు నెలల వేతనం 60,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాషను ఇంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి.భాష తో పలుమార్లు చర్చించి కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం, 60,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 17 (తరంగాలు)**
పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ సన్నా హాక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి ఏడవ తారీఖున జరిగే లక్ష డప్పులు వేల గొంతులు బహిరంగ సభను విజయవంతం చేయాలని వారన్నారు. 2004లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైన నాటి నుండి నేటి వరకు మాదిగలు వెనుకబాటు తనానికి గురవుతున్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం మాదిగలకు రావలసిన రిజర్వేషన్ను ఏ ప్రభుత్వాలు వచ్చినా ఇవ్వడం లేదని అన్నారు. అందుకొరకే ఈ ఎమ్మార్పీఎస్ ను స్థాపించానని అన్నారు. సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని కొంతమంది వ్యక్తులు వారి స్వార్ధ లాభం కోసం ఈ ఉద్యమాన్ని నీరు కార్చి మాదిగల రిజర్వేషన్ను తగ్గించి వారిని అభివృద్ధి చెందకుండా చేయడమే వాళ్ళ ఉద్దేశం అన్నారు. ఇప్పటికైనా మాదిగలందరూ ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరిగే రిజర్వేషన్ సదస్సును ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక డబ్బును తీసుకొని ఏబిసిడి రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రవీణ్ మాదిగ రమేష్ మాదిగ కృష్ణయ్య మాదిగ ఎల్లయ్య మాదిగ సాంబయ్య మాదిగ లక్ష్మయ్య మాదిగ మల్సూర్ మాదిగ యాకూబ్ పాషా సంఘే పొంగు శీను మాదిగ సైదులు మాదిగ బిక్షపతి మాదిగ తప్పెట్ల వెంకటేష్ మాదిగ సిరిపురం వీరన్న మాదిగ సోమారపు వీరస్వామి మాదిగ కత్తుల రేణుక లక్ష్మి జ్యోతి మౌనిక తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ వేరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలి

### –జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, బ్యూరో జనవరి 17 (తరంగాలు)**
రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన సర్వే జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, కె. వీరబ్రహ్మాచారి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో నాలుగు పథకాలపై జరుగుతున్న ఫీల్డ్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26నుంచి నాలుగు స్కీంలు అమలు చేయనున్న దృష్ట్యా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం..పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం లాంటి పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో నంబరు వారీగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. సర్వే నిర్వహణలో ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి సర్వే నిర్వహణలో అలసత్వం చేయరాదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలు గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పారదర్శకంగా పాటించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు సర్వే కు సంబంధించిన రిపోర్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.ఏ.ఓ వసంత, ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.ఎస్.ఓ ప్రేమ కుమార్, డి.ఎం.కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ ను అరెస్ట్ చెయ్యాలి.

### –సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ జనవరి 17 (తరంగాలు)**
సంక్రాంతి రోజు ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యం పై చేసిన వాక్యాలను నిరసిస్తూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై, అంబేద్కర్ పై,ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యం పై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యం పై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని,గతంలో కూడా జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని ,మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీనివెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని అన్నారు. బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని కానీ నేడు సనాతన లేక మను ధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాడరని ఎందుకంటే వారికి ఆ పదం పైన కూడా అభ్యన్తరకారమేనని అన్నారు.ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి,కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని కానీ నిజం తెలియడం కొద్ది రోజుల్లోనే తెలుసుకొని వారిని గద్దె దింపుతారని అన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్రం కోసం అమరులైన భగత్సింగ్,చంద్రశేఖర్,సుభాషచంద్ర బోస్,ఝాన్సీ లక్ష్మీబాయి,శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడేమానని అన్నారు. ఆర్ ఎస్ వైస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా,బ్రిటిష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి స్వాతంత్ర్య సమరయోధులు లేరు ,ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మరోసారి స్వాతంత్ర్యం పై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్ ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాములు,శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, నాయకులు ఇమామ్, సోమన్న, సామెల్,బాబు,అయోధ్య,యాదగిరి,ఆశప్ప, జంబూ లు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు..

## 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం..!

భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి.ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.



## మూడు శాతం వృద్ధి చెందిన రిలయన్స్ షేర్..

### కారణమిదే..!




దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం రిలయన్స్ షేర్లు దాదాపు మూడు శాతం లాభాలతో ముగిశాయి. గురువారం రిలయన్స్ ఇండస్ట్రీస్ మూడో త్రైమాసికంలో 7.4శాతం నికర లాభం గడించిన సంగతి తెలిసిందే. బీఎస్ఈలో రిలయన్స్ షేర్ 2.57 శాతం వృద్ధితో రూ.1301.30 వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.44శాతం పుంజుకుని రూ.1,3265.10లకు దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలో రిలయన్స్ షేర్ 2.64శాతం వృద్ధితో రూ.1,300 వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.70 శాతం వరకూ వృద్ధితో రూ.1,326 వరకూ పెరిగింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,115.55 కోట్లు పెరిగి రూ.17,60,967.69 కోట్లకు చేరుకుంది. బీఎస్ఈలో 15.14 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 293.66 లక్షల షేర్లు ట్రేడయ్యాయి.రిటైల్ బిజినెస్ పుంజుకోవడం, టారిఫ్‌ల పెంపుతో జియో ఆదాయం పెంపు, ఆయిల్ అండ్ గ్యాస్‌తో కూడిన పెట్రో కెమికల్ బిజినెస్ నికరంగా లాభాలు గడించడంతో డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ 7.4 శాతం వృద్ధితో రూ.18,540 కోట్ల నికర లాభం గడించింది. ఏడాది క్రితం అంటే 2023-24 తృతీయ త్రైమాసికంలో రూ.17,265 కోట్ల నికర లాభం పొందింది.

## ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు.. !

దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి



రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది.

# రాట్ కోహ్లీ రంజీల్లో ఆడుతాడా..?

రంజీ ట్రోఫీలో భాగంగా సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్‌కు ఢిల్లీ 22 మంది సభ్యులతో ప్రాబుల్స్‌ను ప్రకటించింది. ఇందులో టీమిండియా స్టార్ ప్లేయర్ కోహ్లీ పేరు సైతం ఉన్నది. ఈ నెల 23న రాజ్‌కోట్‌లో జరుగనున్న ఈ మ్యాచ్‌లో ఆడుతాడా? లేదా? అన్నది ఇంకా స్పష్టత లేదు. ప్రస్తుతం మెడ గాయంతో ఇబ్బందిపడుతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లా జిల్లా క్రికెట్ అసోసియేషన్ (%ణణజూా%) అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిడ్నీ టెస్టులో గాయమైనట్లు తెలుస్తున్నది. ఇప్పటికే గాయాన్ని ఫిజియో పరిశీలించారు. ఈ క్రమంలో విరాట్ రంజీల్లో పాల్గొంటాడా? అన్నది వేచి చూడాల్సిందే. కోహ్లీ చివరిగా 2012లో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున టెస్టు మ్యాచ్ ఆడాడు. భారత జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత రంజీ ట్రోఫీలో ఆడనున్నాడుకెప్టెన్‌గా ఉండేందుకు నిరాకరించినట్లు సమాచారం. ఆయుష్ బడోనీకి జట్టు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని, బడోనీ జట్టుకు కెప్టెన్‌గా ఉండాలని పంత్ సైతం భావిస్తున్నట్లుగా




డీడీసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు పేర్కొన్నారు. రంజీలకు తాను అందుబాటులో ఉంటానని.. కానీ, కెప్టెన్ రోల్ అవసరం లేదని పంత్ పేర్కొనట్లుగా ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా.. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన వరుస టెస్ట్ సిరీస్‌లలో టీమిండియా ఓటమి పాలైంది. ఈ క్రమంలో ప్రతి క్రికెటర్ రంజీల్లో ఆడాల్సిందేనని బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ మేరకు కొత్తగా రూల్స్‌ను తీసుకువచ్చింది. ఇప్పటికే కెప్టెన్ రోహిత్ శర్మ ముంబయి జట్టుతో ఆడేందుకు ప్రాక్టీస్ చేస్తున్నాడు. మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా? లేదా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. ఇక యశస్వి జైస్వాల్ ముంబయి తరఫున, శుభ్‌మాన్ గిల్ పంజాబ్ తరఫున రంజీల్లో ఆడనున్నారు

# స్పోర్ట్స్

## ఫిబ్రవరిలో డబ్ల్యూపీఎల్.. వడోదరలో మొదలై.. ముంబైలో ముగియనున్న టోర్నీ




అమ్మాయిల ధనాధన్ క్రికెట్‌కు రంగం సిద్ధమైంది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్ షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే నెల 14 నుంచి మార్చి 15 దాకా నెల రోజుల పాటు పొట్టి క్రికెట్ వినోదాన్ని డబ్ల్యూపీఎల్ అందించనుంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గురువారం డబ్ల్యూపీఎల్-3 షెడ్యూల్‌ను ప్రకటించింది. 20 లీగ్ మ్యాచ్‌లు, 2 నాకౌట్ మ్యాచ్‌లు (మొత్తం 22) జరుగబోయే ఈ మెగా టోర్నీని వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాలలో నిర్వహించనున్నారు. గతేడాది ఢిల్లీ, బెంగళూరు, ముంబైలలో ఈ టోర్నీని నిర్వహించగా తాజాగా ఢిల్లీ స్థానంలో వడోదర, లక్నో చేరాయి. ఫిబ్రవరి 14న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది.

### వడోదరలో మొదలై.. ముంబైలో ముగిసి..

ఫిబ్రవరి 14న బరోడా (వడోదర)లో కొత్తగా నిర్మించిన బీసీఏ స్టేడియంలో తొలి ఆరు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఐదు జట్లూ ఇక్కడ నుంచే తమ టైటిల్ వేటను మొదలుపెడతాయి. ఫిబ్రవరి 21 నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే ఈ టోర్నీలో మార్చి 1 వరకు 8 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 3 నుంచి 8 దాకా లక్నో.. 4 మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వనుండగా 10 నుంచి టోర్నీ ముంబైలో జరుగుతుంది. ఆఖరి రెండు లీగ్ మ్యాచ్‌ల అనంతరం 13న ఎలిమినేటర్, 15న ఫైనల్ మ్యాచ్‌కు ముంబైలోని సీసీఐ స్టేడియం వేదిక కాబోతోంది. డబుల్ హెడర్స్, మధ్యాహ్నం మ్యాచ్‌లు ఏమీ లేని డబ్ల్యూపీఎల్-3లో మ్యాచ్‌లన్నీ రాత్రి 7:30 గంటల నుంచి మొదలవనున్నాయి.


# చమటోడుస్తున్న రోహిత్ శర్మ..

### హార్దిక్ పాండ్యాతో కలిసి నెట్స్‌లో సాధన..

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బ్యాటింగ్‌తో నిరాశ పరిచిన కెప్టెన్ రోహిత్ శర్మ ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. త్వరలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా పాల్గొననున్నది. ఈ నేపథ్యంలో ముంబయి జట్టు, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో కలిసి హిట్‌మ్యాన్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ నెల 22 ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌కు కోల్‌కతాలో జరుగనున్న క్యాంప్ కోసం పాండ్యా వెళ్లనుండగా.. రోహిత్ మాత్రం ముంబయి జట్టుతోనే కలిసి ఉంటాడు. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఇంకా జట్టును ప్రకటించలేదు. సెలెక్టర్లు ప్రస్తుతం టీమిండియా ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా..



రోహిత్, పాండ్యా కలిసి ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను ఓ అభిమాని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. రోహిత్ నెట్స్‌లో వైట్‌బాల్‌తో బ్యాటింగ్, హార్దిక్ బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు.ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. చాంపియన్స్ ట్రోఫీ రోహిత్ కెరియర్‌లో కీలకంగా మారబోతుంది. సిరీస్‌లో హిట్‌మ్యాన్ విఫలమైతే మరింత ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొనే అవకాశం ఉంది. ఇప్పటికే వరుస టెస్టుల్లో టీమిండియా ఓటమి, ఫామ్ లేమితో రోహిత్ విమర్శలు ఎదుర్కొగా.. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తిరిగి ఫిట్‌నెస్ సాధించేందుకు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ముంబయి రంజీ జట్టుతో కసరత్తులు చేస్తున్నాడు. ఇక ఇంగ్లాండ్‌తో జరిగే T 20 సిరీస్‌కు ముందు భారత జట్టు కోల్‌కతాలో మూడు రోజుల శిబిరంలో పాల్గొంటుంది. సూర్యకుమార్ కెప్టెన్సీలోని టీమిండియా.. ఇంగ్లాండ్‌తో తలపడనున్నది. సూర్యకుమార్ నాయకత్వంలో శ్రీలంక, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికాపై సిరీస్‌లను గెలిచింది.



# మహేష్ సినిమాలో ప్రియాంకా చోప్రా

## -అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంకా

పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ఈ భామ రీఎంట్రీకి రెడీ అయినట్టు ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ బ్యూటీ ఫైనల్‌గా ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా గురువారం సాయంత్రం టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోప్రా ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్-ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ప్రియాంకా చోప్రా తప్పకుండా ఎస్ఎస్ఎంబీ 29లో భాగం కావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని నెట్టింట ఓ అభిమాని కామెంట్ చేయగా ఆమె ఫైనల్ అయిందని భావిస్తున్నా. అయితే మాత్రం అద్భుతమైనదని చెప్పాలి.. అని మరో అభిమాని కామెంట్ చేశారు. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. మరి దీనిపై కొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ బీహారీ సుందరి ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.





# లేడి గెటప్‌లో విశ్వక్ సేన్.. బోల్డ్‌గా 'లైలా' టీజర్

గత ఏడాది మెకానిక్ రాకీతో విజయాన్ని అందుకున్న మాస్? కా దాస్ విశ్వక్ సేన్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లైలా'. ఈ సినిమాకు దర్శకుడు రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తుండగా.. సాహు గార్లపాటి నిర్మిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.'మనకు తెల్లగా చేసుడే కాదు. తోలు తీసుడు కూడా వచ్చు' అంటూ టీజర్‌తోనే ఫుల్ ఎంటర్‌టైనమెంట్ ఉండబోతుందని చెప్పాడు విశ్వక్. బార్బర్ సోన్, లైలా అనే రెండు పాత్రల్లో విశ్వక్ ఇందులో కనిపించనున్నట్లు తెలుస్తుంది. ఇక మొత్తం డబుల్ మీనింగ్స్ డైలాగ్స్‌తో కట్ చేసిన ఈ టీజర్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# మగాడితో పనేంటీ.. ఆ ఒక్కదానికే కావాలి..

సినిమా సెలబ్రెటీలు సినిమాలతోనే కాదు తమ వ్యక్తిగత విషయాలతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. కొంతమంది యంగ్ బ్యూటీస్ ఓవర్ నైట్ లో స్టార్స్ అవుతున్నారు. మరికొంతమంది వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. అలాగే మరికొంతమంది ముద్దుగుమ్మలు పాన్ ఇండియా హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. ఇదిలా ఉంటే కొంతమంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారు. మరికొంతమంది డేటింగ్స్ తో గడిపేస్తున్నారు. అయితే ఇంకొంతమంది మాత్రం పెళ్లి అనే ఆలోచనలేకుండా గడిపేస్తున్నారు. వయసు పెరుగుతున్నా కూడా పెళ్లి, ప్రేమ అనేది లేకుండా తమ సినిమాలతో బిజీగా మారిపోయారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉండిపోయారు. అలాగే ఓ స్టార్ హీరోయిన్ కూడా పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉండిపోయింది. ఐదుపదుల వయసు వచ్చినా కూడా పెళ్లి చేసుకోకుండా ఉండిపోయింది. ఇప్పటికీ తరగని అందంతో కవ్విస్తుంది. తన వయ్యారాలతో కుర్ర హీరోయిన్స్ ను కూడా అవాక్ అయ్యేలా చేస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో ఆమె చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి గుర్తింపు తెచ్చుకున్న భామల్లో టబు ఒకరు. వెంకటేష్ హీరోగా నటించిన కూలి నెంబర్ వన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది.ఆతర్వాత నిన్నే పెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే, చెన్నకేశవరెడ్డి,అందరివాడు,షాక్, ఇదీ సంగతి, పాండురంగడు సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. ఇప్పుడు ఈ బ్యూటీ వయసు 50ఏళ్లకు పైనే.. ఇప్పటికీ హాట్ లుక్స్ తో ఆకట్టుకుంటుంది. టబు ఇప్పటికీ హిందీలో సినిమాలు చేస్తున్నారు టబు. వైవాహిక జీవితమే ఓ మనిషి లైఫ్‌ను డిసైడ్ చేయదు. నా లైఫ్ గురించి వేరే వాళ్లు జడ్జ్ చేయడం ఇష్టం ఉండదు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న టబు పెళ్లి గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. టబు మాట్లాడుతూ.. పెళ్లిపై ఆసక్తి లేదని, ఒక మగవాడితో బెడ్ షేర్ చేసుకోవాలని మాత్రమే కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చింది. సింగిల్ గా హ్యాపీగా లైఫ్ లీడ్ చేస్తున్నా.. ఇప్పటికీ కెరియర్ పై ఎక్కువ దృష్టి పెట్టాలని అనుకుంటున్నానని టబు తెలిపింది.





# పుష్ప-2లో మరో 20 నిముషాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1850 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి రీలోడెడ్ వెర్షన్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను మేకర్స్ తాజాగా యాడ్ చేశారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ థియేటర్ వెర్షన్‌లో కలిపింది. అయితే ఈ సీన్స్‌లో ఒక హైలెట్ సీన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సీన్ ఎంటంటే.. పుష్ప పార్ట్ 1లో.. పుష్ప రాజ్(అల్లు అర్జున్) మెడలో ఉన్న లాకెట్‌ను అతడి అన్నయ్య (అజయ్) కోపంతో తీసుకోని వెళతాడు. అయితే అదే చైన్‌ను తీసుకువచ్చి పార్ట్ 2 క్లైమాక్స్‌లో పుష్పరాజ్ మెడలో వేస్తాడు అజయ్. ఈ సన్నివేశాన్ని విడుదల ముందు కట్ చేశారు మేకర్స్. మరోవైపు సుకుమార్ ఈ విషయం ఎలా మార్చిపోయాడు అంటూ విడుదల తర్వాత దీనిపై చర్చ కూడా జరిగింది. అయితే కొత్తగా యాడ్ చేసిన వాటిలో ఈ సీన్ కూడా ఉండడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**